ప్రజాశక్తి

మంగళవారం 18 జూన్ 2024 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



మైలవరం మండలం చంద్రగూడెం చెరువులో మట్టి తోలకానికి సిద్ధంగా ఉన్న పొక్లయినర్

మట్టి కోసం రగడ

అధికార టిడిపి నేతల్లో అప్పుడే ఆధిపత్య పోరు

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే మైలవరం నియోజకవర్గంలో మట్టి తోలకాలపై ఆ పార్టీ నేతల్లో ఆధిపత్యపోరు ప్రారంభమైంది. నిన్నటి వరకు వైసిపి ప్రభుత్వంపై (మిగతా 2లో)

చినుకు కోసం ఎదురు చూపు

- మురిపిస్తున్న వర్షాలు
- చెరువులకు పట్టిసీమ నీరొచ్చేనా ?



ప్రజాశక్తి - గన్నవరం

తొలకరి వర్షాలు వెనక్కిపోతున్నాయి. చిరు జల్లులు తప్ప ఇప్పటి వరకు పెద్దగా వర్షాలు పడలేదు. ఇదిగో రుతుపవనాలు వచ్చాయని చెబుతున్నా చినుకు రాలడం లేదు. అక్కడక్కడా కొద్దిసేపు కురిసి ముఖం చాటేస్తున్నాయి. ఎండలు గట్టిగా కాస్తూనే ఉన్నాయి. చినుకు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఎక్కడ చూద్దామన్నా నీరు లేకపోవడంతో చెరువులు, భూములు ఎడారిని తలపిస్తున్నాయి. ఖరీఫ్ సాగు ఎప్పటికి ప్రారంభమవుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతాంగం ఉంది. మెట్ట గ్రామాల్లో నీటి ఎద్ద కొనసాగుతోంది. తొలకరి సీజన్ ప్రారంభమై 18 రోజులు దాటినా గట్టి వర్షాలు పడకపోవడంతో భూమి వెచ్చటి సెగలు కక్కుతోంది. ఈనెలాఖరు నాటికైనా పూర్తి స్థాయిలో వర్షాలు పడకుంటే సాగు ప్రశ్నార్థకమవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గన్నవరం మండలంలో 17,500 హెక్టార్లలో వరి (మిగతా 2లో)

శిరోముండనంతో వైసిపి మాజీ కార్పొరేటర్ నిరసన

ఎంఎల్ఎ బోండా రాజకీయ కక్షసాధింపుతో భవనాన్ని కూల్చారని ఆరోపణ

వార్త మెయిన్‌లో



శిరోముండన చేయించుకుని నిరసన తెలుపుతున్న వైసిపి మాజీ కార్పొరేటర్ నందెపు జగదీష్

'చింతలపూడి'ని త్వరగా పూర్తి చేయండి

సిఎం చంద్రబాబుకు ఎంఎల్ఎ వసంత విజ్ఞప్తి

వార్త 2లో



సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్



విజయవాడలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిములు

త్యాగానికి ప్రతీక బక్రీద్

గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : సమైక్యత, సమానత్వం, సౌభ్రాతత్వాన్ని పెంపొందిస్తూ త్యాగానికి ప్రతీకగా బక్రీదు నిలుస్తుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బక్రీద్‌ను పురస్కరించుకుని సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిములు పెద్దఎత్తున పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో బక్రీదు పండుగను నిర్వహించుకున్నారు. మచిలీపట్నం చిన ఉల్లింగి పాలెం ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మంత్రి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



మచిలీపట్నంలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

మంత్రి మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్దఎత్తున జరుపుకునే పండుగ, మక్కా మదీనా యాత్రలు చేస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. అల్లాహ్ ఆశీర్వాదం మన రాష్ట్రంపై మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలు ఆగిపోయాయన్నారు. అన్ని విధాల నష్టపోయిన మన రాష్ట్రానికి రాబోయే కాలంలో అల్లా ఆశీర్వాదంతో ముస్లింల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఈ ప్రార్థనల్లో జన సేన నియోజక వర్గ ఇంఛార్జి బండి రామకష్ణ, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఖాజా, పలువురు ముస్లిం పెద్దలు, సోదరులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మండల మహాసభలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు


ప్రజాశక్తి - గుడ్లవల్లేరు

రాష్ట్రంలోని మిగులు భూములను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం గుడ్లవల్లేరు మండల మహాసభ మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామ అధ్యక్షులు మాదాసు మురళి కష్ణ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ సంపద సష్టించేది, దేశ ప్రాజలకు (మిగతా 2లో)

చింతలపూడి'ని త్వరగా పూర్తి చేయండి

సిఎంకు ఎంఎల్ఎ వసంత విజ్ఞప్తి

ప్రజాశక్తి - మైలవరం : మెట్ట ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసేందుకు కషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ముందుగా పోలవరం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కష్ణప్రసాదు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎంఎల్ఎ వసంత మాట్లాడుతూ ఈ పథకం పూర్తయితే ఉమ్మడి కష్ణా జిల్లాలోని తిరువూరు, మైలవరం, నూజివీడు, గన్నవరం, నందిగామ నియోజకవర్గాల్లోని పలు మండలాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో మైలవరం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం మండలాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదష్టితో విభజింపబడిన ఏపీలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడో జోన్‌కు సాగర్ జలాలు పూర్తిగా అందకపోవటంతో దానికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కష్ణాజిల్లా మెట్ట ప్రాం తానికి తీసుకు రావడానికి రూ.4,909 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ పథకానికి 2019 నాటికి రూ.4 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి సుమారు 90 శాతం పూర్తి చేశారన్నారు. అయితే దానిని పూర్తి చేయకపోవడంతో రైతులతోపాటు, వ్యవసాయంపై ఆధారపడిన ఎంతోమంది ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని మూడవ జోన్‌లో ఉన్న 2.36 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అంది ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు.



చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్


మంత్రి సారథికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వసంత కృష్ణప్రసాద్

మంత్రి సారథిని కలిసిన ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి, నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్ధసారథిని సోమవారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌నూ కలిశారు. ఈసందర్భంగా వారిరువురికి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపిపి జ్యోత్స్నకు అరుదైన గౌరవం

నీతి ఆయోగ్ శిక్షణకు ఎంపిక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షురాలు పాలడుగు జ్యోత్స్నకు అరుదైన గౌరవం దక్కింది. నీతి ఆయోగ్ ఆధ్వర్యాన ఈనెల 20 21 తేదీల్లో ఢిల్లీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో రెండు రోజులపాటు జరిగే ట్రైనింగ్ నీడ్ అసిస్టెంట్ శిక్షణా తరగతులకు ఆమె ఎంపికయ్యారు. ఈశిక్షణ తరగతులకు ఆమె ఆంధ్రప్రదేశ్ నుంచి హాజరుకానున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సీఎంఓ సెక్రటరీ గిరిజ శంకర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్ నుంచి తన ఒక్కరినే ఎంపిక చేయడం పట్ల సిఎం చంద్రబాబుకు కతజ్ఞతలు తెలిపారు.



శరవేగంగా ఆపరేషన్ డీసిల్టింగ్ పనులు

ప్రజాశక్తి - విజయవాడ : వర్షం నీరు రోడ్లమీద నిలవకుండా ఉండేందుకు మొదలుపెట్టిన ఆపరేషన్ డీసెల్టింగ్‌లో భాగంగా సోమవారం విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు నగరంలో డీసిల్టింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సర్కిల్ వన్ పరిధిలో సివిఆర్ ఫ్లై ఓవర్, ఎలక్ట్రిక్ లోకోమోటివ్ షేడ్ దగ్గర, సితార నుండి కబేల వరకు, క్రాంబే రోడ్, ఎన్‌హెచ్ 65 ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ నుండి వెంకటేశ్వర ఫౌండ్రీ రోడ్ వరకు, జీరో బల్బ్ ఏరియా, జండా చెట్టు, సుబ్రహ్మణ్యం స్ట్రీట్ దగ్గరున్న డ్రైన్‌లలో డీ సిల్టింగ్ పనులను చేశారు. సర్కిల్ 2 పరిధిలో రామవరప్పాడు ఫ్లైఓవర్ దగ్గర నుండి ఎంపిఎల్ ఎంప్లాయిస్ గుణదల హౌరా రైల్వే ట్రాక్ దగ్గర, ముస్తాబాద్ దగ్గర ఐఆర్ఆర్, వాంబే కాలనీ హెచ్ బ్లాక్, న్యూ రాజరాజేశ్వరి పేట రైల్వే ట్రాక్ ఉన్న డ్రైన్ లాలో జెసిబిలతో డీ సిల్టింగ్ చేశారు. సర్కిల్ 3 పరిధిలో ఉన్న బెంజ్ సర్కిల్ ట్రెండ్ సెట్ మాల్ దగ్గర నుండిరాజధాని టీ స్టాల్ వరకు, హెచ్డిఎఫ్సి బ్యాంకు దగ్గర నుండి స్వీట్ మ్యాజిక్ వరకు ఉన్న డ్రైన్స్ నుండి డిసిల్టింగ్ చేశారు. వర్షం నీరు రోడ్డు మీద నిలవకుండా డ్రైన్లలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నీరు ప్రవహించేటట్లుగా ఆపరేషన్ డీసిల్టింగ్ శరవేగంగా జరుగుతున్నాయి.



ముగిసిన ప్రస్థాన సాధన శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేటలోని ఠాగూర్ లైబ్రరీలో ప్రస్థాన సాధన శిక్షణ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అమరావి బోడ్ క్లబ్ అధ్యక్షులు కాకాని తరుణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతివ్యక్తి నిత్య యోగ సాధన చేయాలని, అది కూడా గురువు సమక్షంలోనే చేయాలని అన్నారు. ఆన్‌లైన్ యోగ సాధన మంచి ఫలితాలను ఇవ్వదన్నారు. ఠాగూర్ లైబ్రేరియన్ కె.రమాదేవి మాట్లాడుతూ తమ గ్రంథాలయ ప్రాంగణంలో నిత్యం ఏదోక కార్యక్రమం జరుగుతోందన్నారు. స్ఫూర్తి కుటుంబం వారు నిర్వహించిన ఆసన-ప్రాగాయమ-ధ్యానం కార్యక్రమలు మంచి ప్రభావాన్ని తమపై చూపించాయన్నారు. యోగశిక్షకులు శ్రీ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్థాన సాధన లక్ష్యం తిరోగమనం లేని పురోగమనం వైపు వ్యక్తులను తీసుకువెళు తుందన్నారు. రోజూ సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడులు తగ్గి విద్యార్థులు చదువుపైన, వ్యాపారస్థులు మర్యాదపూర్యకం గా ఎంప్లాయిస్ మంచి విధి నిర్వహణను కలిగి ఉంటారని అన్నారు. అనంతరం స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ వారు కాకాని తరుణ్‌ను, గ్రంథాలయ అధికారి రమాదేవిని మెమెంటో, శాలువాతో సత్కరించారు.



మొదటిపేజీ తరువాయి


మైలవరం మండలం చంద్రగూడెం కొత్తచెరువు

మట్టి కోసం రగడ

విరుచుకుపడ్డ టిడిపి నాయకులే నేడు మట్టి తోలకాలకు తహతహలాడుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి మైలవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాల మధ్య మట్టితోలకాల అంశంలో ఆధిపత్య పోరు కొనసాగుతోంది. మైలవరం మండలం గణపవరం, చంద్రగూడెం, చంద్రాల, అనంతవరం తదితర గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా చెరువుల మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ట్రాక్టర్ ట్రిప్పు రూ.1000 నుండి దూరాన్ని బట్టి రూ.1500 వరకూ వసూలు చేస్తున్నారు. దీంతో గణపురంలో టిడిపిలోని ఓ గ్రూపు నేతలు మట్టి తరలిస్తుండగా మరో గ్రూపునేతలు అడ్డుకోవడంతో ఘర్షణ చోటుచేసుకున్నట్లు తెలిసింది. చంద్రాల, అనంతవరం గ్రామాల్లోనూ మట్టితోలకాలకు అధికార పార్టీ నాయకులు తెరలేపారు. చంద్రాల గ్రామంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మరీ మట్టి తోలకాలను ప్రారంభించడం గమనార్హం. జి.కొండూరు మండలం కోడూరు గ్రామంలో చెరువు మట్టి తోలకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. జి.కొండూరు మండలంలోని వెలగలేరు, వెల్లటూరు తదితర గ్రామాల్లో ఇటుక బట్టీలకు చెరువు మట్టిని తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.

చినుకు కోసం ఎదురుచూపు

సాగవుతోంది. డెల్టాలో ఏలూరు కాల్వ నీరు, మెట్ట గ్రామాల్లో చెరువులే ప్రధాన నీటి వనరు. వరుణుడు కరుణిస్తేనే చెరువులు నిండుతాయి. పట్టిసీమ నుండి నీరు వదిలితేనే కష్ణాకు నీరు వస్తుంది. అక్కడ నుండి ఏలూరు కాలువకు నీరు వదులుతారు. దీంతో రైతులు సాగు చేపడతారు. గతేడాది జూన్ చివరిలో వర్షాలు పడటంతో నెల రోజులు ఆలస్యంగా సాగు చేపట్టారు. ఈసారి వర్షాలు వెనుకపడితే అదే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వం పట్టిసీమ నీరు వదలటానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరో వైపు బోర్ల కింద సాగు చేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. అయితే వర్షాలు పూర్తి స్థాయిలో పడితేనే సాగు వేగంగా సాగుతుందని రైతులు చెబుతున్నారు. సాగు నీరు అందుబాటులో లేకుంటే ఇబ్బందులు పడతారు. ఇప్పటికే రైతులు విత్తనాలు కొనుగోలు చేశారు. వ్యవసాయ శాఖ నుండి సబ్సిడీ విత్తనాలతోపాటు వ్యాపారుల వద్ద వరి విత్తనాలు తీసుకుని దగ్గర పెట్టుకున్నారు. ఎప్పుడు వర్షాలు పడితే అప్పుడు నారు పోస్తామని చెబుతున్నారు. గత నెల రోజులుగా వర్షాలు అప్పుడప్పుడు కొద్దిగా పలకరించి పోవడంతో భూములన్నీ ఎడారులను తలపిస్తున్నాయి. వేసవి దుక్కులు చేసి వర్షం కోసం రైతులు ఆకాశం వంక చూస్తున్నారు.

పట్టిసీమ వస్తేనే చెరువులకు నీరు

వర్షాలు పూర్తి స్థాయిలో పడితే చెరువులకు నీరు చేరుతుంది. లేకుంటే పట్టిసీమే ఆధారమవుతుంది. గత రెండేళ్లుగా మోటార్లు పెట్టి చెరువులు నింపారు. రైతులు పంటలు పడించారు. ఈసారి ప్రభుత్వం మారడంతో చెరువులకు నీరు వస్తుందా? లేదా? అన్న పరిస్థితి నెలకొంది. మెట్ట గ్రామాల్లో 40 సాగునీటి చెరువులున్నాయి. చిక్కవరం బ్రహ్మయ్య లింగం చెరువు నిండితే మిగిలిన చెరువులకు నీరు వచ్చేంది. అయితే చెరువులోకి నీటిని మళ్లించేందుకు ఏర్పాటు చేస్తున్న పంపింగ్ పనులు ఆగాయి. దీంతో చెరువులోకి పట్టిసీమ నీరు వస్తుందనే ఆశ కనిపించడం లేదు. మరోవైపు పట్టిసీమ నుండి చెరువులకు నీరు పెట్టడానికి అవకాశం ఉంటుందా? లేదా? అన్న అనుమానం రైతుల్లో ఉంది. చెరువుల్లోకి నీరు రాకుంటే ఏడు వేల ఎకరాల్లో వరిసాగు ఆగిపోతుంది. మెట్ట పైర్లు చల్లుకోవాల్సిందే. ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి.

మోటార్లకు విద్యుత్ సరఫరా ఇస్తారా?

గన్నవరం ఎంఎల్‌శ్రీ యార్లగడ్డ వెంకట్రావు మోటార్లు పెట్టిస్తారా అనే ప్రశ్న ఉదయిస్తోంది. పట్టిసీమ వద్ద మోటార్లు పెట్టి నీటిని చెరువులకు మళ్లిస్తారా లేదా అనే సందేహం కలుగుతోంది. విద్యుత్ శాఖ అధికారులు కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికిగాను లక్షల్లో నగదు కట్టాల్సి ఉంటుంది. టిడిపి ప్రభుత్వం ఉండటంతో ఎమ్మెల్యే పట్టుబట్టి ట్రాన్సఫార్మర్లు పెట్టించి నీటిని మళ్లించాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఆలోచించి విద్యుత్ మోటార్లకు కనెక్షన్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలి

తిండి పెట్టేది వ్యవసాయ కార్మికులేనని అన్నారు. కానీ వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవనిన్నారు. కేరళ మాదిరిగా వ్యవసాయ కార్మికుల భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయలపాటి రాణి మాట్లాడుతూ ఉపాధి పనులు పెంచటానికి పోరాటాల ఉధృతం చేయాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి పవన్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో జిల్లాలో సంఘం నిర్మాణం చేపడతామన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అజ్మీర వెంకటేశ్వరరావు, ఐద్వా నాయకురాలు బసవ అరుణ మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకొన్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఆరేపల్లి రమాదేవి, కటికల యాకోబు, సహాయ కార్యదర్శులుగా పమర్తి రమాదేవి, మాదాసు మురళీకష్ణ, ఉపాధ్యక్షులుగా పామర్తి శ్రీరామూర్తి, చిలుముల కష్ణ, మదిరి నాగరాజు, కోశాధికారిగా దాసి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులుగా రాజులపాటి శైలజ, మేకల ఏసురత్నం, మోదుగుమూడి శివకీర్తి, జంగం అశ్విని, మన్నెం కుమారి, పాలిటి రత్నారావు, మోదుగుమూడి భాగ్యలక్ష్మి, రేణుకారాజు ఎన్నికయ్యారు.


మహాసభకు హాజరైన వ్యవసాయ కార్మికులు



అవనిగడ్డలో...




పమిడిముక్కలలో...

త్యాగానికి ప్రతీక బక్రీద్

ప్రజాశక్తి-గన్నవరం: త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ముస్తాబాద్ జామియా మస్జిద్ ఇమామ్ హాఫీజ్ హుసేన్ ఇక్బాల్ ముస్తాబాద్ జామియా మస్జిద్ నందు జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా సోమవారం సందేశం ఇచ్చారు. ముస్లింలు జీవితకాలంలో ఒకసారైనా హజ్ యాత్ర చేయడం అనేది ఈ బక్రీద్ నెలలోనే జరుగుతుందని వివరించారు. **చల్లపల్లి:** ఇస్లాం ప్రవక్తల త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం చల్లపల్లి మహమ్మదీయ మస్జీదులో ఈదుల్ అదా (బక్రీద్) పర్వదిన వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వెంకట్రామ్ విచ్చేసి ముస్లింలకు మిఠాయిలు పంచిపెట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావి చంద్రశేఖర్ (చిట్టి), మోర్ల శివ, ఉస్మాన్ షరీఫ్, పసుపులేటి రవికుమార్, సోమిశెట్టి రాఘవ, ఉరిమి మణికంఠ, కాజ చేతన్, సాధనాల సతీష్, గంగిశెట్టి రాజేంద్ర పాల్గొన్నారు. **ఉయ్యూరు:** త్యాగనిరతికి ప్రతీక ప్రసిద్ధి నొందిన బక్రీద్ పండుగను సోమవారం ఉయ్యూరులో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమసీదు, చిన్న మసీదు, ఘో రీ మసీదు, దయారా మసీదుతో పాటు పట్టణంలో పలు మసీదుల్లో ప్రత్యేక నమాజులు నిర్వహించారు. ఉయ్యూరు మాజీ చైర్మన్ ఖుద్దూస్, ఏఎంసీ మాజీ చైర్మన్ అబుకలాం, టీడీపీ నాయకుడు అల్తియాజ్ తదితరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. **పమిడిముక్కల:** బక్రీద్ సందర్భంగా పమిడిముక్కల మండలంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. **అవనిగడ్డ:** ఏడో వార్డులోని జామియా మసీదులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ ఎండి షాజిద్ బక్రీద్ పర్వదినం యొక్క ప్రాధాన్యతను ముస్లిం సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ షేక్ బాజావలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు రాజకీయ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, యువ నాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



చల్లపల్లిలో...



గన్నవరంలో...



పంచాయతీ కార్మికులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: ఉన్నదానిలో పేదలకు సహాయం చేయటం అభినందనీయమని రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షుడు జాస్తి విజయభూషణ్ కుమార్ అన్నారు. మండలంలోని కేసరపల్లి పంచాయితీ కార్మికులు 44 మందికి సోమవారం న్యూయార్ లైన్స్‌లో (ఎన్ఆర్ఐ) 6వ తరగతి చదువుతున్న ఎన్నారై రావిపాటి సిరిలాస్య దాచుకున్న రూ.50వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు రోటరీ క్లబ్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా విజయభూషణ్ కుమార్ మాట్లాడుతూ చిన్న నాటి నుంచే పేదలకు సహాయం చేయాలని దక్పథాన్ని అలవరుచ కోవాలన్నారు. రోటరీ క్లబ్ ద్వారా సమాజ అభివృద్ధితో పాటు పేదలకు అండగా సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి నర్రా సీతారామారావు మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఆలోచన రావటం గొప్ప విషయమన్నారు. చిన్న వయసులోనే సిరి లాస్య పేదల గురించి ఆలోచన చేసి తను దాచుకున్న పోకెట్ మనీని పది మందికి ఉపయోగపడేలా సేవ చేయటం అభినందనీయమన్నారు. విద్యార్థులు సేవా గుణాన్ని అలవరుచుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీయన్లు గన్నె వెంకట్రావు, టీఎస్ఆర్కె ప్రసాద్, రవిబాబు, చేబ్రోలు జస్వంత రావు తదితరులు పాల్గొన్నారు.

20న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కేసరపల్లి విమానాశ్రయం ఎదురుగా ఉన్న వికెఆర్ కళాశాలలో ఈ నెల 20వ తేదీన మెగా జాబ్ మేళా జరుగుతుందని ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభిస్తారన్నారు. దీనిలో వివిధ పేరొందిన కంపెనీలైన కాపినాస్, సుంగ్‌వూ హైటెక్, హ్యుందాయ్, మోబిస్ యాక్స్, ఆల్‌స్టమ్, డైకిన్ డెక్కన్‌డిక్, ఫాక్స్కాన్, హెచ్ డి బి. ఫైనాన్షియల్ సర్వీసెస్, నిట్, ఐసీఐసీ బ్యాంక్, ఇన్ఫిలిమ్ రాక్‌మ్యాన్, డిక్సన్, సియోన్, సమ్మిట్ కంపెనీలలో జాబ్ ల కోసం ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, ఒప్పంద, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో ఠిగ్రీవెన్స్ డే నిర్వహించనున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులకు ఈ విషయం తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

'ఫిష్ ఆంధ్ర అవినీతిపై విచారించాలి'

ప్రజాశక్తి-అవనిగడ్డ: గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అమలు చేసిన ఫిష్ ఆంధ్ర పథకాలపై తక్షణం విచారణ జరపాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లక్ష్మీనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా వైసిపి ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా అమలు జరిపిన విశ్వంద్ర పథకాలలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం జరిగిందన్నారు. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 3 106 యూనిట్లు మంజూరు చేయడంతో పాటు రూ 450 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో 2 113 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు మత్స్యశాఖ అధికారులు లెక్కలు చెబుతున్నారని వాస్తవంగా రాష్ట్రంలో సగం పైగా యూనిట్లు మూతపడ్డాయని తెలిపారు. హులైన నిరుద్యోగ మత్స్యకార యువతకు ఉపాధి కల్పించాల్సిన మత్స్యశాఖ వారిని విస్మరించి ఫిషాంధ్ర పథకం యూనిట్లను ఎంట్ర ప్రేన్యూ ర్స్ పేరుతో అనర్హులకు కట్టబెట్టిందని విమర్శించారు. ఈ పథకం కింద ఎస్సీ ఎస్టీలతో పాటు మహిళల లబ్ధిదారులకు 60 శాతం సబ్సిడీని ఇతర కులాల వారికి 40 శాతం సబ్సిడీని కేటాయించడం జరిగిందన్నారు. 60 శాతం సబ్సిడీ యూనిట్లు ఏ వర్గాలకు కేటాయించారు నిగ్గు తేల్చి బాధ్యులైన అధికారులపై తక్షణం చెత్త ప్రకారం చర్యలు తీసుకోవాలని నాగాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.

కొనకళ్లకు అభినందనలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావుకు తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, అభినందనలు తెలిపారు. మచిలీపట్నం నివాసంలో సోమవారం కొనకళ్లను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌లను వారి నివాసాల్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



19 నుండి వర్సిటీలో యోగా ఉత్సవాలు

ప్రజాశక్తి - ఏఎన్‌యు



ఈనెల 21 అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 19 నుండి 23 వరకు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యం లో సదరన్ రీజియన్ స్థాయి యోగ ,మరియు ఆహార నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించుటకు ప్రణాళిక సంఘం సమావేశం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్‌భవనంలో జరిగినది. ఈ కార్యక్రమానికి గుంటూరు ఆర్ జేడి బి. లింగేశ్వర రెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయి యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఎటువంటి లోపాలు లేకుండా కమిటీలు విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాలు తమిళనాడు, కేరళ, తెలంగాణ, గోవా, ఆంధ్ర ప్రదేశ్, అండమాన్, కర్నాటక, సదరన్ రైల్వే విభాగం నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొంటారని తెలిపారు. గుంటూరు ఉప విద్య శాఖ అధికారి వెంకటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని యూనివర్సిటీలో జరపటం మనకు గొప్ప అవకాశమని దీనిని జయప్రదం చేయాలని సూచించారు. తెనాలి ఉప విద్య శాఖ అధికారి శాంతా కుమారి మాట్లాడుతూ అందరూ సమన్వయం తో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఎస్ఒసి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపైనే చెత్త కుప్పలు



ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాలలో రహదారి ప్రక్కన చెత్త పోగులు పోయడంతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వాహనాలు కు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. రోడ్డు ప్రక్కన చెత్త వదిలేయడంతో దుర్గంధం వ్యాపిస్తుంది. దీనికి చెత్తలో వ్యర్థాలకోసం కుక్కలు పందులు వచ్చి చిందరవందర చేయడంతో పాటు కుక్కలు వాహనాలకు అడ్డం పడి ప్రమాదాలకు ఆస్కారం కలుగుతుందని వాహన దారులు గగ్గోలు పెడుతున్నారు. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ చెత్త సమస్యను గ్రామ ప్రాంతాలలో పాలకులు పట్టించుకోక పోవడంతో చెత్త సమస్యకు పరిష్కారం కావడం లేదు. నడకుదురు,శ్రీకాకుళం ప్రధాన రహదారి వెంట చెత్త కుప్పలు వేయటంతో పాటు మలవిసర్జన కూడా చేయటంతో ఆ రహదారి వెంట ప్రయాణము అంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. చెత్త కుప్పలలో పందులు కుక్కలు చేరి వాహనదారులపై పడటంతో పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. నిమ్మగడ్డ, వెలివోలు పాపవి నాశనం గ్రామాల పరిధిలో రహదారి పక్కనే మల విసర్జన చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతానికి చేరిన వెంటనే ఈగలు లేచి ముసురుకుంటున్నాయి. దీంతో వాహనదారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు పడే బాధలు వర్ణనాతీతం.గ్రామాలలో ఇంటింటికి మరుగుదొడ్లు ఏర్పాటు చేసిన కొందరు మలవిసర్జనకు రోడ్లను ఎన్నుకోవడం ఈ దుస్థితి కారణం. కావున స్థానికులు, పాలకులు రోడ్ల పక్క మల విసర్జన వలన వచ్చే నష్టాలను వివరిస్తూ, మరుగుదొడ్ల వాడకం పై స్థానికులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో అయినా ఈ చెత్త సమస్యకు పరిష్కారం లభించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పైగా తరచూ ఈ చెత్త గుట్టలను తగలబెట్టడంతో పొగ విస్తృతంగా వ్యాపించడంతో వాహన చోదకుల కళ్ళ పొగతో కప్పేయడంతో దారి కనబడక కింద పడిపోయే అవకాశాలు ఉత్పన్నం అవుతున్నాయంటున్నారు

ఐదు లకారాలిచ్చుకో..! ఎన్ని ఫ్లోర్లైనా కట్టుకో!!

ప్రజాశక్తి- నందిగామ :

నందిగామ అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారుల పాపాల పుట్ట పగలనుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. రెవిన్యూ, మున్సిపల్ శాఖకు రావలసిన పన్నులు అసలుకే ఎసరు పెడుతూ, కోనుగోలుదారులకు శఠగోపం పెడుతున్న వైనాలు కోకొల్లలున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎకరం విస్తీర్ణంలో ప్లాట్‌లు వేసుకొండి మీ జోలికి ఎవరూ రారు. దీనికి ప్రతిఫలంగా హస్త లకరాం ఇచ్చుకోండి. మున్సిపల్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎన్ని ప్లోరులైన కట్టుకోండి రెండు హస్తలకరాలు ఇచ్చుకోండి అంటూ గొంతు ఐదు సంవత్సరాలుగా రియల్ రియాలిటీ దందా నందిగామలో కొనసాగింది. ఈ అక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు అందరు సహాయకారులే అంటున్నారు నందిగామ ప్రజలు.

రియల్ ఎస్టేట్ ప్లాట్ కోసం ప్రభుత్వ పోరంబాకు, గ్రామ కంతాలు, అసైన్‌మెంట్ భూములు వంటి ప్రభుత్వ భూములు కనుమరుగయ్యాయి. వీటికి తోడు నందిగామ శివాలయం భూములు కొందరికి ఫలహారం లాగా కలిసి వచ్చాయి. ఈ రియల్ ప్లాట్‌లలో నందిగామ, రాఘవాపురం కొండ మట్టి అక్రమ తరలింపు, రెండు చేతుల నందిగామ రియల్టర్లు కోట్లు సంపాదించారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అడ్డా శివాలయం భూములు

నందిగామ చందర్లపాడు రోడ్డులో ఉన్న నందిగామ శివాలయం భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారింది. ఇది సుమారు 9 సెంట్లు వరకు ఉంటుంది. ఇదే శివాలయానికి వేలాది ఎకరాల భూములు నందిగామ చుట్టుపక్కల ఉన్న వాటికి కౌలు బకాయిలు లక్షల్లో రావలసి ఉంది. అయితే శివాలయానికి ఆదాయం కొరత పేరుతో చందర్లపాడు బస్టాండ్ సెంటర్లో ఉన్న ఈ కాంప్లెక్స్ నిర్మాణం చేసిన శివాలయం భూమిని 11 సంవత్సరాల తాత్కాలిక నిర్మాణాలు చేసి వ్యాపార కార్యకలాపాలు చేసుకునేందుకు వేలం పాట నిర్వహించారు. ఈ స్థలంలో శ్వాశత కట్టడాలు నిర్మించకూడదు. పాటదారుడు మరొకరికి అద్దె ప్రాతిపదికన ఇవ్వకూడదు. ఇవి ప్రధాన నియమనిబంధనలుగా ఉన్నాయి. అయితే లీజుదారుడు లీజుకు తీసుకున్న వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా శ్వాశత కట్టడాలు నిర్మించడం ప్రారంభించారు. దీంతో వివిధ పత్రికల్లో వార్తలు రావడంతో స్పందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిర్మాణం నిలుపుదల చేసి దానిని స్వాధీనం చేసుకున్నారు. అయితే తిరిగి నాలుగైదు నెలల్లోనే పాటదారుడికి నిబంధనలకు విరుద్ధంగా అప్పగించారనే ఆరోపణలు నేటికీ వినిపిస్తున్నాయి. కొంతమంది దళారులు అక్రమార్కులకు అనుకూలంగా చక్రం తిప్పినట్లు నేటికీ విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో లీజుదారుడు సబ్ లీజుకు ఇవ్వకూడదని, శ్రీ రామలింగేశ్వర స్వామి పేరు కాంప్లెక్స్‌కు పెట్టాలని, శ్వాశత కట్టడాటానికి మున్సిపల్ కార్యాలయంలో ప్లానింగ్ అప్లై చేయాలని, 11 లీజు అనంతరం లీజు దారుడు ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా శ్వశాత కట్టడాన్ని శివాలయానికి వదిలి వేయాలని నిబంధనల మేరకు ఈ కట్టడాన్ని లీజు దారుడుకు అప్పగించినట్లు సమాచారం. అయితే లీజుదారుడు ఈ నిబంధనలకు విరుద్ధంగా కాంప్లెక్స్‌లోని షాపులను లీజుకి ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రస్తుతం మొబైల్ ఫోన్ల షాపు, స్వీట్ అండ్ బేకరి షాపు నడుస్తోంది. ఇంకా పేరు పెట్టని మరో జ్యూస్ షాపు నడుస్తోంది. ఇంత పెద్ద ఎత్తున దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా లీజు దారుడు వ్యవహరిస్తున్న అధికారుల చర్యలు శూన్యమని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అయితే ఈ షాపుల లీజు వ్యవహారంపై సోషల్ మీడియాలో కథనం రావడంతో అంతకు ముందు ఉన్న షాపుల పేర్లు ప్రస్తుతం శ్రీ రామలింగేశ్వర స్వామి పేరు మార్చారు. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించి లీజు దారుడు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా షాపులను లీజుకి విషయంపై విచారణ చేసి లీజు దారుడిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


నందిగామలో అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారంకి అడ్డా వెలిసిన షాపింగ్ కాంప్లెక్స్

త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను త్వరలో ప్రారంభిస్తునట్లు పశ్చిమ ఎంఎల్ఎ వై.సుజనా చౌదరి ప్రకటించారు. పేద ప్రజల ఆకలికి ఇచ్చేందుకు అప్పటి టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కక్షపూరితంగా వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. సోమవారం 42వ డివిజన్‌లో ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పరిశీలించారు. అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించి అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు కావలసిన ఏర్పాట్లు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా, టిడిపి ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను రద్దుచేసి, వాటిలో కొన్నింటిని గ్రామ సచివాలయాలుగా మార్చిందని తెలిపారు. పేదల ఆకలి తెచ్చేందుకు మళ్లీ అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అందుకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ సందర్శించిన వారిలో టిడిపి నాయకులు యేదుపాటి రామయ్య, వల్లభనేని ప్రసన్న లక్ష్మి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బొండా ఉమాకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 31వ డివిజన్లోని ముత్యాలంపాడు చర్చి దగ్గర సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమా అభిమాని అయిన, టీ స్టాల్ సత్యవతి యాదవ్ ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే బొండా విజయానికి సోమవారం కేక్‌కట్ చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ పిన్నమరాజు త్రిమూర్తి రాజు ముఖ్యఅతిథులుగా విచ్చేసి, ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి, పెద్ద ఎత్తున బాణాసంచి కాల్చారు. ఈ సందర్భంగా నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ...అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా బొండా ఉమామహేశ్వరరావు ఎన్నిక కావడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.రామకృష్ణ, ప్రసాద్, దెందుకూరి మురళీకష్ణంరాజు, ఆవుల మందం మారుతి, శేషమ్మ, శ్రీనివాస్ రావు, రాజేష్, బొండా రత్నకుమారి, రఘు, రాధేకృష్ణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థకు సంబంధించిన ఆయా అంశాల్లో నూతన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు... వారి ఆదేశాలను స్వాగతిస్తూ... నగరాభివృద్ధికి ఉపయోగపడేలా వీఎంసిలోని అధికార వైసిపి వ్యవహార శైలి ఉండాలని, అలా కాకుండా ఇంతక ముందు మాదిరిగా ఏకపక్షంగా నిర్ణయాలు చేసుకుంటూ ముందుకు పోతే రాష్ట్రంలో ఆ పార్టీకి పట్టిన గతే పడుతుందని పలువురు టిడిపి కార్పొరేటర్లు హెచ్చరించారు. అత్యధిక మెజార్టీ సీట్లతో టిడిపి, దాని మిత్రపక్షాలు అధికారాన్ని కైవశం చేసుకున్న సందర్భంగా టిడిపి కార్పొరేటర్లు వీఎంసిలోని వారి చాంబర్‌లో సోమవారం కేక్ కట్ చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి, నగరంలోని టిడిపి ఎంఎల్ఎలు, ఎంపికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధ్భంగా టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చిన ప్రజలు భారీ మెజార్టీతో టిడిపి, దాని మిత్రపక్షాలను గెలిపించడం హర్షణీయమన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో ఇప్పటి వరకు కౌన్సిల్‌లో అధికార వైసిపి తీసుకున్న పలు ఏకపక్ష నిర్ణయాలపై టిడిపి పక్షంగా నిలదీయడం, అవసరమైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ సభ్యులు ఉమ్మడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ మాట్లాడారు. అత్యధికమెజార్టీతో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు వివరించారు. ఈ సమావేశంలో టిడిపి కార్పొరేటర్లు పి.సాయి ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, వీరమాచినేని లలిత తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

రెచ్చిపోతున్న దొంగలు...

కానిస్టేబుల్‌ను బురిడీ కొట్టించి సెల్‌ఫోన్, పర్సు దొంగతనం

లబోదిబోమంటూ కృష్ణలంక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ కృష్ణలంక పోలీస్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. ఏకంగా కానిస్టేబుల్‌ను బెదిరించి పర్స్, సెల్ ఫోన్‌ను చోరీ చేశారు. తెలంగాణాకు చెందిన కానిస్టేబుల్ శ్రీను, విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి ఆదివారం వచ్చాడు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వచ్చి వేరే వాళ్లకు పోన్ చేసుకోవాలని శ్రీనుకోరాడు. శ్రీను దుర్గగుడి ఎటు వెళ్లాలని అడ్రస్ అడగగా..తాము దింపుతామని మాయమాటలు చెప్పిన ఆ ఇద్దరు యువకులు బైక్ ఎక్కించుకొని, కృష్ణానది పక్కన రాత్రి సమయములో నిర్జల ప్రదేశానికి తీసుకెళ్లి కానిస్టేబుల్ వద్ద ఉన్న సెల్‌పోన్, పర్స్‌ను దొంగిలించి పరారయ్యారు. కానిస్టేబుల్ శ్రీను ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బయటపడాల్సి వచ్చిందని కృష్ణలంక పోలీసులకు బాధిత కానిస్టేబుల్ ఫిర్యాదు చేశాడు.

కానిస్టేబుల్‌కే కరువైనరక్షణ...

ఇక సామాన్యుల పరిస్థితి...

దీనిపై కృష్ణలంక ఏరియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఈ ప్రాంతంలో ఎప్పుడు ఎటువంటి సంఘటనలు జరుగుతాయో చెప్పలేమని ప్రజలు భీతిల్లిపోతున్నారు. ఒక వైపున దొంగలు, మరొక వైపున రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు, ఇంకొక వైపున పెరిగిపోతున్న మద్యం విక్రయాలు... మందుబాబులు ఆగడాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల దిగుమతి, దొంగలకు, మందుబాబులు, గంజాయిగాళ్లకు అనువైన ప్రదేశాలుగా పద్మావతి ఘాట్, కృష్ణవేణిఘాట్‌లు ఉండటం కారణంగా దొంగతనాలు, ఇతర ఆగడాలకు ఈ ప్రాంత ప్రజలు భీతిల్లిపోతున్నారు. అయినా కృష్ణలంక పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారనేవిమర్శ లేకపోలేదు. దొంగల ఆచూకి తెలుసుకునేందుకు, వారిని పట్టుకునేందుకు, తగిన కౌన్సిల్ ఇంచ్చేందుకు... తగ్గిపోయిన సిబ్బంది, సరైన పరికరాలు, వాహనాలు లేక, ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తున్నట్లు వారు బహాటంగానే పలు సందర్భాల్లో మీడియా ఎదుట వాపోవాల్సి వస్తోంది. ఇప్పటికయినా పెరిగిపోతున్న క్రైమ్‌రేట్ కనుగుణంగా కృష్ణలంక పోలీస్టేషన్‌లో సిబ్బందిని పెంచాల్సి ఉందని వారు కోరుతున్నారు.

20, 21 తేదీల్లో కౌన్సెలింగ్

విజయవాడ :

2024-25/26 విద్యా సంవత్సరానికి గానూ జిల్లాల అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 20, 21 తేదీల్లో (జనరల్ పూల్) ఉదయం 8 గంటల నుండి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ ఎం.కనకారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అడ్మిషన్స్ కౌన్సిలింగ్‌లో ఎన్‌టిఆర్ జిల్లాలోని ప్రభుత్వ ఐ.టి.ఐ, ప్రైవేటు ఐ.టి.ఐలలో చేరాలనుకునే అభ్యర్థులు ఆయా మెరిట్ నెంబర్ ప్రకారం తాము తెలిపిన తేదీల్లో వారి వారి ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐ లో అడ్మిషన్ పొందిన అభ్యర్థుల్లో ఎస్‌సి, ఎస్‌టి మినహా మిగిలిన కేటగిరి అభ్యర్థులు రూ.60/- కాషన్ డిపాజిట్ చెల్లించాలని, ప్రైవేటు ఐ.టి.ఐలలో చేరగోరే అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించాలని తెలిపారు. మెరిట్ నెంబర్‌కు జిల్లా కన్వీనర్ కార్యాలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ., విజయవాడలో గల హెల్ప్‌డెస్క్‌లో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్.నెం.0866-2475575 9490639639, 7780429468 సంప్రదించాలని తెలిపారు. మెరిట్ నెంబర్‌ను అనుసరించి ఆయా తేదీలలో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని సూచించారు.

చినుకు పడితే ఛిద్రమయ్యే రోడ్లతో ప్రజల పాట్లు

- **రోడ్డంతా గుంతలమయం**
- **రోడ్డు వెడల్పు పేరుతో దుస్థితి**


ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ప్రతి అడుగుకి గుంత. ఒక్కో గుంత చెరువును తలపించే విధంగా మారింది. ఇదే రోడ్డులో రైతాంగం తమ వ్యవసాయ పనులకు వెళు తుంటారు. గుండి మెడ, మెల్లెంపూడి భవన నిర్మాణ కార్మికులు పనుల కోసం ఈ రోడ్డు వైపు నుండే మంగళగిరి, విజయవాడ వెళుతుంటారు. వర్షం పడిన ప్రతిసారి చెరువును తలపించే విధంగా గుంతలలో నీళ్లు చేరుతుంటాయి. తాడేపల్లి మండల పరిధిలో కే ఎల్ యు వైపు నుండి మెల్లంపూడి గుండిమెడ గ్రామాలకు వెళ్లే ఈ రోడ్డు పరిస్థితి అద్వానంగా మారింది. రైతులు వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఈ రోడ్డు వైపు నుండి తమ పనుల కోసం రాకపోకలు సాగించే క్రమంలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. రెండు పర్యాయాలు మంగళగిరి శాసనసభ సభ్యులుగా పనిచేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి మెల్లంపూడి గుండిమెడ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా వది లేశారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఈ రోడ్డుపై ప్రయాణించే గ్రామస్తులు అవస్థలు మాత్రం వర్ణ్ణనాతీతం. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు వెడల్పు చేస్తామని, రోడ్డుకి ఇరువైపులా, నివాసాల ఇండ్ల మెట్లు తొలగించి, డ్రైనేజ్ కాలువలను పగలగొట్టిన అధికారులు రోడ్ వేయడం మరిచారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామం ప్రధాన రహదారి నుండి కే ఎల్ యు వైపుకు వెళ్ళు ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి, అధ్వానంగా మారింది.


కుంచనపల్లి రోడ్డు దుస్థితి

సృజనాత్మక విద్యకు చిరునామా 'విఎస్ సెయింట్ జాన్స్'



ప్రజాశక్తి-గన్నవరం: విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మకత శక్తులను వెలికితీయటంతో ద్వారా వారిలో ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ సాధించేలా నిరంతరం కషిచేస్తున్న విద్యాసంస్థల్లో గన్నవరం 'విఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల' ఒకటని చెప్పొచ్చు. డిజిటల్ క్లాసులూ, సైన్స్ ల్యాబులూ, .. గ్రంథాలయాలూ... క్రీడామైదానాలు... విజ్ఞాన విహార యాత్రలు చేయిస్తూ.. సాహిత్య, శాస్త్రీయ సంగీత, నత్య, వాయిద్యాలందు శిక్షణతో పాటు.. కంప్యూటర్ విద్యను బోధిస్తుండటం ఇక్కడ ప్రత్యేక విద్యార్థుల్లో సంపూర్ణమూర్తిమత్వాభివద్ధిని పెంపొందిస్తూ సమాజానికి మంచి పౌరులను అందించే



కార్యశాలగా గన్నవరం విఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల సాగుతోందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. మారుతున్న సమాజంలో ఆధునాతన డిజిటల్ టెక్నాలజీని సైతం అందిపుచ్చుకునేలా ఇక్కడి విద్యార్థులకు బోధన జరుగుతోందని ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొంటున్నారు. సెయింట్ జాన్స్ బాలుర హెూమ్ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్పిస్తుందనీ, ఈ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులు అందుబాటులో ఉంటాయని పేర్కొంటున్నారు. 1996లో ప్రారంభించబడి నాటి నుండి నేటి వరకు పాఠ్య, పాఠ్యేతరాంశాలతోపాటు సృజనాత్మక, పరిశీలనాత్మక, క్రీడా పద్ధతుల్లో బోధన జరుగుతోంది. 3500 పైగా విద్యార్థులుండే ఈ పాఠశాలలో ఎన్ఐపి నియమ నిబంధనలను అనుసరించి సర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన ఉన్నత విద్యా బోధనతో పాటు క్రీడా, సాహిత్య, సామాజిక విషయాలను విద్యార్థులకు అందిస్తోంది. ఉపాధ్యాయులు అదనపు సమయాన్ని కేటాయిస్తూ విద్యార్థులను పోటీ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పోటీ పరీక్షల వల్ల కలిగే విజ్ఞానం. ప్రయోజనాలే కాకుండా ప్రస్తుతం సామాజిక బాధ్యత, మహిళా విద్య, కోవిడ్ వంటి సామాజిక అంశాల పట్ల చక్కటి అవగాహన కల్పిస్తున్నారు ప్రస్తుత పాఠశాల ప్రిన్సిపాల్ రెవ, బ్రదర్. సంతోష్ కుమార్. రెవ, బ్రదర్, జూలియన్ సారథ్యంలో పూరిపాకలో స్థాపించబడి 'ఇంతింతై వటుడింతై' అన్న చందాన నేడు అత్యాధునిక పక్కా భవనాలతో 30 ఎకరాల క్రీడామైదానాలతో, పచ్చని ప్రకతి రమణీయకతను అందిపుచ్చుకుంది. అన్ని రకాల ఆధునిక హంగులను సమకూర్చుకుని ఎలాంటి పోటీ ప్రపంచంలోనైనా మేము ఎందులోను వెనకడుగు వేయబోమంటూ దశ్య, శ్రవణ మాధ్యమాలు తరగతి గదిలోకి తీసుకొచ్చి ప్రతి విద్యార్థి ఆన్లైన్ పోటీ పరీక్షలు ఎదుర్కొనే విధంగా తర్ఫీదునిస్తూ, ఆంగ్లభాషాభివద్ధితో పాటు భావాత్మక నైపుణ్యాలను మరింత పటిష్టపరుస్తూ సాహిత్య, సాంస్కృతిక, సామాజికాంశాలతో పాటు సేవా దక్పథాన్ని అలవరుస్తోంది.

గన్నవరంలోని విఎస్ సెయింట్ జాన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ తెలిపారు. పదో తరగతి విద్యార్థిని జి.రెబేక 486 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో, ఆముదాల భార్గవ్ 486 మార్కులతో ద్వితీయ, కె. స్టీఫెన్ పాల్ గణితంలో వంద మార్కులు సాధించారని తెలిపారు. ప్లస్ టు విద్యార్థులు ఎస్. హీరారేష్మి 480, వి.హదయాక్షిత 470, గేయం రుగ్వేద సాయి శ్రీనివాసరెడ్డి 466, పామర్తి సునంద 462, చిన్నం అశోక్ చక్రవర్తి 461 మార్కులు సాధించారని చెప్పారు. 450 నుంచి 480 మార్కులు ఐదుగురికి, 400 నుంచి 449 మార్కులు 16 మందికి, 350 నుంచి 399 మార్కులు 23 మందికి, 300 నుంచి 349 మార్కులు తొమ్మిది మందికి వచ్చాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రెవ. బ్రదర్ జిమ్మీ కురియోకోస్, రెవ. బ్రదర్. బి. జోసఫ్, ఉపాధ్యాయులు అభినందించారు.

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులలోని సృజనకు పదును పెడితే ఏ రంగంలో నైనా నైపుణ్యాన్ని సాధించటం సులభమని వి.యస్.సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ సంతోష్ కుమార్ తెలిపారు. డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్స్ అకాడమీ, కెయల్ యూనివర్సిటీ విజయవాడ సయుక్తంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో తమ విద్యార్థులు కె.హిమ సరయు, కె రుద్రాన్ష్, టి షాలిని, కె. భవిత్, కె శశాంక్, కె వేద శ్రీ కావ్య, బి.సూరజ్, డి.రఘునందన్‌లు బంగారు పతకాలను, ఎ.శ్రీ కార్తిక, వి.జాహ్నవి రజిత పతకాలను పొందారని చెప్పారు.



విద్యానికేతన్‌లో సరికొత్త విద్యాబోధన



ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని విద్యానికేతన్ విద్యాసంస్థలు పాఠశాల విద్యలో ఉత్తమ ఫలితాలతో పాటు ఉపాధ్యాయులను తయారు చేసే కర్మాగారంగా రాష్ట్రస్థాయి ర్యాంకులతో విరాజిల్లుతున్న విద్యాసంస్థలు విద్యానికేతన్ విద్యాసంస్థలు అని కరస్పాండెంట్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ తెలిపారు. తమ విద్యాసంస్థ స్థాపించి 28 సంవత్సరాలు అవుతుందన్నారు అప్పటినుండి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు పోటీలుగా ఫలితాలు సాధిస్తూ దివిసీమలో అగ్రగామి విద్యాసంస్థగా వెలుగొందుతుందన్నారు. పాఠశాల విద్యలు వినూతనమైన మార్పులకు శ్రీకారం చుడుతూ వండర్ కిడ్స్ రెయిన్బో ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు. ముఖ్యంగా చిన్నారులు బోధన కన్నా దశ్యాన్ని ఎక్కువగా స్వీకరిస్తారని వారికి గుర్తుంటుందని వారు తేలికగా అర్థం చేసుకునేందుకు ఆ కాన్సెప్ట్ లో బోధన చేయడం



జరుగుతుందన్నారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో వారు అన్ని రంగాలలో రాణించాలని కొత్త పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా తమ విద్యా సంస్థ ముందుకు సాగుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో పాఠశాల విద్యలో విద్యార్థులకు కేవలం పుస్తకంలోని అంశాలను మాత్రమే బోధిస్తూ యాంత్రికమైన విద్యా విధానంతో బట్టీలు పట్టించే పద్ధతిని అనుసరిస్తున్నారు. అది విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచదని వారిలోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రత్యేకమైన విధానాలు అనుసరించాల్సి ఉంటుందన్నారు. అందుకోసం విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా వారిలో నైపుణ్యాలలో వెలికి తీసేందుకు క్రీడలు జిమ్నాస్టిక్స్ మార్షల్ ఆర్ట్స్ డాన్స్ తదితర విభాగాలలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వారికి మానసిక వికాసం కలిగించేందుకు ప్రత్యేకంగా మానసిక వికాస నిపుణులను రప్పించి ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. తద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీసినట్లు అవుతుందని దానితో వారు ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారన్నారు. పాఠశాలలో వివిధ విభాగాలలో నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులకు ప్రత్యేక నగదు బహుమతులతో పాటు స్కాలర్షిప్ల కూడా పొందే అవకాశం కలుగుతుందన్నారు. మరో వైపు పాఠశాల విద్యతోపాటు సమాజానికి కావలసిన గురువులను తయారు చేసే బాధ్యత కూడా విద్య నికేతన్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి అనేకమందిని ఉపాధ్యాయులుగా తమ సంస్థ తీర్చిదిద్దిందని చెప్పారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కు చెందిన అనేకమంది డీఎస్సీలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా నేడు కొనసాగుతున్నారని గుర్తు చేశారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడంతో తమ విద్యాసంస్థ కూడా ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభించినట్లు చెప్పారు. తక్కువ ఫీజులతో ఉత్తమ శిక్షణ ఇచ్చే సంస్థగా దివిసీమలో విద్యానికేతన్ ముందువరుసలో ఉంటుందన్నారు. ఎస్‌జిటి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు శిక్షణ ఇవ్వనున్నామని దూరప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు ఉత్తమ ఫ్యాకల్టీ ఉత్తమ శిక్షణ తమ విద్యా సంస్థ సొంతమని తెలిపారు. పాఠశాల విద్యలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న తన సంస్థలో చిన్నారులను చేర్చి వారి భావి జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచిస్తూ రాబోయే డీఎస్సీలో ఉపాధ్యాయులుగా జీవితాలను ప్రారంభించాలనుకునే అభ్యర్థుల శిక్షణకు విద్య నికేతన్ స్వాగతం పలుకుతుందని డైరెక్టర్ లంకమ్మ ప్రసాద్ తెలిపారు.







తాగునీటి కోసం అవస్థలు

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండలంలోని వెంట్రప్రగడ గ్రామ శివారు పెద్ద దళిత వాడలో గత 20 రోజుల నుండి తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా సమస్యను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. పంచాయతీలలో నిధులు లేవని నిధులు విడుదలైనప్పుడు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు చెప్పడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండు మూడు కిలోమీటర్లు ఊర్లోకి వచ్చి తాగునీరు తెచ్చుకోవాల్సి పరిస్థితి నెలకొందని, అధికారులు స్పందించి వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గన్నవరంలో పోస్టింగ్ కోసం సిఫార్సులు..!

ప్రజాశక్తి-గన్నవరం: గతంలోని వైసిపి ప్రభుత్వంలో ప్రజాపతినిధులు, అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రకతి వనరులను సైతం భారీగా దోచ్చుకున్న అవినీతి అధికారులు మళ్లీ దోచుకోవడానికి అడ్డమార్గంలో గన్నవరంలో పోస్టింగ్లు ఇప్పిచుకునేందుకు పావులు కాదుపుతున్నారు. గత ఐదు సంవత్సరాల్లో లక్షాలాది రూపాలు ప్రజా ధనాన్ని దొచ్చుకున్న అధికారులు రెవెన్యూ, శాఖలల్లో పనిచేసి గత రెండు మూడేళ్ల క్రితం వేరు వేరు ప్రాంతాలకు వెళ్ళిన అధికారలు పైరవీలు నడిపి ఎదోరకంగా ఇక్కడకు వచ్చేందుకు ప్రత్నిస్నున్నట్లు కొంత మంది కింది స్థాయి ఉద్యోగస్తులు గుసగుస లాడుతున్నారు. గతంలో పనిచేసినపుడు ఉన్న తెలిసిన నాయకులు, పై స్థాయి అధికారలతో మంతనాలు నడుపుతున్నట్లు సమాచారం. గతంలో రెవెన్యూ పరిధిలో అధికారిగా పనిచేసి లక్షాలాధిరూపాలు ప్రజా ధన్నాన్ని లూటి చేసి భీనామీ పేరలతో అస్తులను సంపాధించిన రెవెన్యూ అధికారులు సైతం మళ్ళి వచ్చేందుకు పావులు కదుపుతున్నట్లు భోగాట్టా. ఈ అధికారిపై అవినీతి నిరోధకా శాఖ కూడ ఫిర్యాదులు వెళ్ళి నట్లు సమాచరం. నియోజవర్గంలోని గన్నవరం, బాబులపాడు మండలం రెవెన్యూ, సంబందించిన అవినీతి అధికారులు దోచుకునేందుకు చెరువుల్లో మట్టి తవ్వకాలు, ఇసుకా, రైతుల భూములు మార్పిడి, భూముల ఆక్రమణలు, పాసు పుస్తకాలు, ఇతర సమస్యలు ఎక్కువ ఉండడంతో అక్రమ సంపధనకు అనువుగా ఉంటుందని అక్కడ పోస్టింగ్ల కోసం వెపరాలుతునట్లు వినికిడి. పేకాట, కొడిపందాలు, అక్రమ మద్యం, చేరువుల నుండి వచ్చే మాముళ్ళు కోసం, మండలలోనే పోలీసు స్టేషన్కు వచ్చేందుకు కొంత మంది సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు కూడ పైరవీలు నిర్వహించేందుకు ఇప్పటికే కొంతమంది నాయకులను కలవడం గమర్హం. నూతనంగా గన్నవరం ఎమ్మెల్యేగా 37వేలు పైచిలు మేజార్టీని రికార్డు స్థాయిలో గెలిచిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఇలాంటి అవినీతి అధికారులకు అవకాశం కల్పిస్తే.. గన్నవరంలో ప్రజా ధనాన్ని దోచ్చుకోవడం ఖాయం. జాగ్రత్తపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలకు ఉపయోగపడే అధికారులను నియమించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పామర్రులో వర్ల విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-పెదపారుపూడి: పామర్రు నియోజకవర్గం పసుపు మయమైంది. కార్యకర్తల కోలాహలంతో హోరెత్తింది. పామర్రు ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచిన వర్ల కుమార్ పామర్రు టౌన్‌లో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సంతోషాల మధ్య ర్యాలీ హోరెత్తిపోయింది. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలలో బక్రీద్ వేడుకలు



ఆత్మీయ సమావేశంలో చంద్రబాబును కలిసిన కరీముల్లా (ఇబ్రహీంపట్నం)

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : త్యాగానికి ప్రతీకగా దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ చేసుకునే బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట, అనుమంచిపల్లి, చిల్లకల్లు, గండ్రాయి పోచంపల్లి, ముక్త్యాల, గౌరవరం తదితరు గ్రామాల్లో ముస్లింలు మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీదు పండుగ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తెలిపారు.

తిరువూరు : తిరువూరులో ఈద్–ఉల్–ఆదా బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా వద్ద ఇస్లాం మతగురువు రీజ్వీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ ముస్లిములకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. **వన్‌టౌన్ :** ముస్లిం యువతకు విద్య అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పశ్చిమ ఎంఎల్ఎ సుజనా చౌదరి అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాధరపురంలోని కుమ్మరిపాలెం ఈద్గా మసీదులో సోమవారం ఉదయం ముస్లిం సోదరులతో కలిసి సుజనా చౌదరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపి, ముస్లింల సంక్షేమానికి కషి చేస్తానని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అందరి సంక్షేమం కోసం తాను పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార కార్య నిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రకు వెళ్లే వారికి రాయితీలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ సమావేశం తాడేపల్లిలోని ఆయన నివాసంలో నిర్వహించారు. అందులో భాగంగా ముస్లిం సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి షేక్ కరీముల్లా ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరుల పవిత్ర గ్రంథమైన దివ్య ఖురాన్‌ను ఆయనకు బహూకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ముస్లిం సోదరులతో త్యాగానికి ప్రతిక అయినా బక్రీద్ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని, వారికి పండుగ సమయాలలో రావాల్సిన తోఫాలను సైతం గత ప్రభుత్వం విస్మరించిందని, తప్పకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.



వన్‌టౌన్‌లో బక్రీద్ వేడుకల్లో సుజనా

త్యాగానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు సంకేతమైన బక్రీద్ పండుగను ముస్లిం సోదర, సోదరీ మణులంతా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. సమస్త జనుల మంచి కోసం చేసే త్యాగాలకు సార్థకత ఉంటుందని అటువంటి త్యాగాల పండగే బక్రీదు అని పేర్కొన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకున్నారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను మానవాళిలో పెంపొందిస్తున్నదని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ సంతోషంగా జీవించాలని ఎంఎల్ఎ కోరారు.
వత్సవాయి : మండలంలో పోలంపల్లి, డబ్బా కుపల్లి, వత్సవాయి, భీమవరం, మంగోల్లు, మక్కపేట, గ్రామాల్లో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున నుండి ముస్లిం పెద్దలు, ముస్లింలుమసీదులకు వెళ్లి ప్రార్థన చేపట్టారు. ముస్లిం సోదరులు అలింగనం చేసుకున్నారు. **నందిగామ :** నందిగామ పట్టణంలోని ఈద్గాలో బక్రీద్ వేడుకలు సోమవారం నిర్వహించారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలను ఈద్గాలో మత గురువు అన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నమాజ్ అనంతరం భక్తిశ్రద్ధలతో ఒకరిని ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కరచాలనం చేసుకున్నారు. నందిగామ అశోక్ నగర్ ఈద్గా వద్ద 'ఈద్ అల్ అదా' పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు వైసిపి, మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ... ముస్లిం సాంప్రదాయ పద్ధతిలో ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు. మాట్లాడుతూ త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు.



నందిగామలో మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు



చెక్కును అందజేస్తున్న దృశ్యం

రైతు కుటుంబానికి 'క్షీర బంధు' మంజూరు

ప్రజాశక్తి - తిరువూరు : వామకుంట్ల గ్రామంలో ఇటీవల మృతిచెందిన పాడి రైతు వంగల గోవర్ధన్ కుటుంబానికి కృష్ణా మిల్క్ యూనియన్ అందించే క్షీర బంధు పథకం కింద మంజూరైన రూ.50 వేల చెక్కును తిరువూరు పాలశీతల కేంద్రం మేనేజర్ టి.సాంబశివ మూర్తి సోమవారం అందజేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ వచ్చిన లాభాల్లో పాడిరైతులకు బోనస్ ప్రతి సంవత్సరం ఇవ్వటమే కాకుండా మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు క్షీర బంధు పథకాన్ని అమలు చేస్తున్నట్లు మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వంగల శేషగిరి, సొసైటీ పాలకవర్గ సభ్యులు బండి మాధవరావు, వంగ సత్యనారాయణ, బండి నరసింహారావు, రూట్ సూపర్వైజర్ ప్రసాద్, వేతన కార్యదర్శి తిరుపతిరావు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

భాస్కరరావు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఇటీవల మృతిచెందిన టిడిపి నాయకుడు నాదెండ్ల భాస్కరరావు కుటుంబాన్ని సిపిఎం నాయకులు సోమవారం పరామర్శించారు. మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన భాస్కరావు స్వగృహంలో ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు నివాళులర్పించి నాదెండ్ల కుమారుడు చెన్నకేశవరావును ఓదార్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి ప్రముఖ సామాజిక వేత్త చాట్ల విజయకుమార్, టిడిపి నాయకులున్నారు.

మంత్రి గొట్టిపాటికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :
రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న ఆయనకు పుష్ప గుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి.కిరణ్, సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఏపి జెన్‌కో అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్, లైజన్ ఆఫీసర్ నారాయణ, స్థానిక అసోసియేషన్ అధ్యక్షుడు ఉమా విజయ్ చంద్, ఆఫీసు బేరర్లు కాంతారావు, మనోహర్, కుమార స్వామి, మణి బాబు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న శివకుమార్, తదితరులు

ఉపాధి కార్మికులకు పని కల్పించాలి : కోట కళ్యాణ్

ప్రజాశక్తి - చందర్లపాడు : మండలంలో ఉపాధి కార్మికులకు పని కల్పించడం లేదని, పలు గ్రామాల్లో పని కల్పిస్తున్నారని చందర్లపాడు వ్యవసాయ కార్మికులు ఎక్కువగా ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధి కార్మికులకు పని చూపించి అధికారులకు పనికల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని విమర్శించారు. తక్షణమే స్పందించి ఉపాధి కూలీలకు సరిపడా పని చూపించి ప్రతి కుటుంబానికి 100 రోజులు పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చినుకు పడితే కార్మికులు వ్యవసాయం నిమిత్తం పనులు చేసుకుంటారన్నారు. ఉపాధి పని నీరుగారే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం ఉపాధి కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి కూలిరేట్లు పెంచినప్పటికి పని కల్పించకపోవడం సరికాదన్నారు. వ్యవసాయ కార్మికులకు కల్పించి వారికి ప్రతివారం నగదు చెల్లింపులు చెయ్యాలని డిమాడ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి కార్మికులు ఆందోళన చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు కె.సీతారావమ్మ, బి.శివమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోట కళ్యాణ్

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: భగవద్ రామానుజ గోష్టి ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలకు దుప్పట్లను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు అందించారు. సోమవారం పట్టణంలోని పురాతన దేవాలయమైన శ్రీ భూ గోదా సమేత చెన్నకేశవ స్వామి వారి ఆలయ ఆవరణలో ఏకాదశి పర్వదిన సందర్భంగా గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు అనంతరం స్వామి అమ్మ వాళ్లకు నూతన వస్త్రాలతో తీర్చిదిద్ది వివిధ పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ విశేష అభిషేకాలు, పూజాది కార్యక్రమాల్లో జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సిద్ధు, భగవత్ రామానుజ గోష్టి ప్రతినిధులు, పాల్గొన్నారు.

వరి సాగు రైతులకు శిక్షణ

జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో నర్చర్ ఫార్మ్ (నర్చర్ ఫార్మ్) సంస్థ వారు రైతులకు వరిలో ఆరుతడి విధానం దాని ప్రాముఖ్యతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు తడి, పొడి విధానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, దీనిని అనుసరించటం వల్ల దిగుబడిలో పెరుగుదల, నీటి నిల్వలను ఆదా చెయ్యటం, పంట రక్షణ ఖర్చు, విద్యుత్ వినియోగం కూడా తగ్గించుకోవచ్చని, దీనిని అనుసరించటం వల్ల పర్యవరణానికి మేలు జరుగుతుందని వివరించారు. దీన్ని అందరు రైతులు అవలంబించి వరిసాగులో మంచి ప్రయోజనాలు పొందాలని సూచించారు. నర్చర్.ఫార్మ్ ఆప్ ద్వారా రైతులకు కల్పించే సేవల గురించి కూడా వివరించారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి తీరంలో కొలువై ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులను సోమవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య యాత్రికులకు కలిసి పరిశీలించారు. ఆలయ ఆవరణలో స్వామివారి గర్భాలయ నిర్మాణ పనులను ఆలయ ప్రయివేట్ కమిటీ ప్రతినిధులతో కలిసి పరిశీలించి ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చు, గర్భాలయం ఎంత ఎత్తులో నిర్మిస్తున్నారు. ఆలయానికి సంబంధించిన ప్లాన్ ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతన క్షేత్రమైన ఈ ఆలయం పునర్నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రవేట్ కమిటీ ప్రతినిధులు, యాత్రికులు పాల్గొన్నారు.





బండి రామకృష్ణకు అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కూటమి విజయం పట్ల మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ కు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రామకృష్ణను సత్కరించి జనసేన పార్టీ తరఫున ఉపాధ్యాయుల అసోసియేషన్ ఏర్పాటుపై సహకరించి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా బండి రామకష్ణను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి, సర్పంచ్ బొమ్మసాని నరేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పల్లా నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్ నియామకంపై జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడ్డంరాజు యాదవ్ మాట్లాడుతూ విశాఖపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసిన పల్లా శ్రీనివాసరావు యాదవ్ గాజువాక ఎమ్మెల్యేగా రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించి రికార్డ్ సృష్టించారని చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో పల్లా శ్రీనివాసరావు యాదవ్ పోరాట పటిమ, వైసిపి ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన విధానం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిందని పేర్కొన్నారు.



పెరిగిన ఇటుక, సిమెంట్ ధరలు

ప్రజాశక్తి-గన్నవరం

ఇటుకల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు గహనిర్మాణం చేపట్టాలంటే భయప డుతున్నారు. పేద, మధ్యతరగతి వారికి మరింత భారంగా మారిందని అంటున్నారు. వెయ్యి ఇటుకలు రూ.11వేలకు చేరడంతో ఇళ్ల నిర్మాణం చేస్తున్న వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మధ్యలో నిర్మాణం ఆగిపోవడంతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు. గతేడాది వెయ్యి ఇటుకలు రూ.5 వేలు ధర పలకగా ప్రస్తుతం రూ.11వేలకు చేరడంతో నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. గన్నవరం మండలంలోని సూదలవారిగూడెం, గొల్లన పల్లి, తరిగొప్పుల, తెన్నేరు, మానికొండ గ్రామాల్లో ఇటుక తయారీ బట్టీలు ఉన్నాయి, ఇటుక ల తయారీకి మట్టి, ఊక, బూడిద ఉపయోగిస్తారు. కాల్చడానికి కట్టెలు, దాతి బొగ్గు వాడ తా రు. మెటిరీయల్ రేట్లు పెరగడంతో ఇటుక ఖర్చు ఐదు రూపాయలు అవుతుందని, రవాణా, కూలీ ఖర్చులు కలుపుకుని 11 వేల రూపాయలకు రేట్లు పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. ఎక్కువ మొత్తంలో కావాలంటే 10 వేలు వసూలు చేస్తున్నారు. ఖర్చులు పెరగడం వల్ల గిట్టుబాటు కావడం లేదంటున్నారు. వర్షాలు పడితే ఇటు కలు తయారు చేయడం సాధ్యం కాదని, అధికంగా కూలీ రేట్లు చెల్లించి తయారు చేయిస్తున్న ట్లు బట్టి నిర్వాహకులు తెలిపారు.

సామాన్యులకు ఇక్కట్లు

సొంత ఇల్లు కట్టుకుందామని అనుకునే సామాన్యులకు మెటిరీయల్ రేట్లు పెరగడంతో ఇబ్బం దులు పడుతున్నారు. గన్నవరం మండలంలోని 30 గ్రామాల్లో సగటున 2వేల ఇళ్ల నిర్మాణం సాగుతోంది. దీనికి తోడు అపార్టుమెంట్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. అపార్ట్మెంట్లు కోట్లతో కడుతున్నందున్న బిల్డర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. సామాన్య, మ ధ్య తరగతి వారు మాత్రం ఇటుక ధరలు విని కంగారు పడుతున్నారు. వెయ్యి ఇటుకలు రూ. 6 వేల నుండి రూ.11 వేలకు పెరగడంతో ఒకేసారి రూ.6 వేలు రేటు





అధికంగా చెల్లించాల్సి రావడంతో కంగారు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఇల్లు పని ఆగిపోతుందని ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఇటుకలకు బదులు సిమెంట్ రాళ్లు వాడదామని అనుకుం టే వాటి రేట్లూ పెంచేశారు. సిమెంట్ కట్ట 330 దాకా ఉండటంతో రాయి రేట్లు పెంచారు. వంద రాళ్లు 3,400 వేలుదాకా ఉండటంతో పేదలు సిమెంట్ రాళ్లు కొనుగోలు చేసే పరిస్థి తి లేదంటున్నారు. గతంలో సిమెంట్ రాయి ఒకటి 15 రూపాయలు ఉండేదని ఇపుడు రూ. 34కి చేరిందని తెలిపారు. ఈనేపథ్యంలో ఇంటి నిర్మాణం చాలా కష్టమని ఆవేదన వ్యక్తం చే స్తున్నారు.

ఆగిన కాలనీ ఇళ్లు

ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లు నిర్మాణాలు ఆగాయి. ఇటుకల రేట్లు పెరగడంతో పేదలు కట్టడాలు నిలిపేస్తున్నారు. గన్నవరం, ముస్తాబాద, చిక్కవరం, బిబిగూడెం, వీరపనేనిగూడెం, అల్లా పురం, దావాజిగూడెం గ్రామాల్లో కాలనీ ఇళ్ల నిర్మాణాలు తాత్కాలికంగా ఆగినట్లు చెబుతున్నా రు. సిమెంట్ రేట్లతో పాటు ఇటుకల రేట్లు విపరీతంగా పెరిగాయని, ఇల్లు కడితే అప్పులు పె రిగిపోతాయని తెలిపారు. ప్రభుత్వం పేదలకు కాలనీ ఇళ్లు శాంక్షన్ చేయడంతో పాటు మెటీరియల్ ఇనుము, ఇసుక, ఇటుకలు, సిమెంట్ సరఫరా చేస్తే ఇళ్లు కట్టుకోడానికి వీలుంటుందని అంటున్నారు.

ప్రభుత్వమే ఇల్లు కట్టాలి : వెంకటేశ్వరరావు

పేదల ఇంటి కల నెరవేరాలంటే ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఇనుము, ఇసుక, ఇటుకలు, సిమెంట్ సరఫరా చేస్తే ఇళ్లు కట్టుకోడానికి వీలుంటుం దని అంటున్నారు. పేదల ఇంటి కల నెరవేరాలంటే ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇస్తే ఇబ్బంది ఉండదనే వాదన ఉంది. కొత్త సిఎం చంద్రబాబు పేదల ఇళ్లకు బడ్జెట్ పెంచుతా మని చెప్పారని, అయితే మెటిరీయల్ ఇస్తే ఇల్లు కట్టుకోడానికి వీలుంటుందని తెలిపారు.



చెరువు గండిని పూడ్చాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ మున్సిపాలిటీలో మంచినీటి చెరువుకు పడిన గండిని వెంటనే పోడ్చాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో మంచినీళ్ల కొరత విపరీతంగా ఉందని, మంచినీళ్ల చెరువులు రెండు ఉన్నప్పటికీ ఒకటి గండిపడి నీళ్లన్నీ పోవడంతో ఒక చెరువు మాత్రమే ఉపయోగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నీటితో నింపి నీళ్ళ నిలువ ఉంచకుండా ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యం ద్వారా నీటి ఎద్దడికి గుడివాడ ప్రజలు గురవుతున్నారన్నారు. పది అడుగుల లోతుల దాకా ఉండే నీటి నిల్వను గండి పడటం ద్వారా ఆరుఅడుగుల లోతు వరకే నీళ్లు నిలువ ఉంచి ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం ద్వారా గుడివాడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీరు శుభ్రపరిచి ఏరియాలో లీకేజీలు ఏర్పడిన చోట వెంటనే బాగు చేసి మురికి నీరు కలవకుండా త్రాగు నీటి సదుపాయాన్ని ప్రజలందరికీ అందించాల్సిందిగా ఆర్ సి పి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి రజిని పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో సోమవారం అవనిగడ్డ నియోజకవర్గం ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకన్న ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మొదటగా మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, 4వేలకు పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్ లో పునరుద్ధరణ, నైపుణ్య గణన హామీలపై సంతకం చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల నారాయణ, తోట రాంబాబు, ఉల్లి శేషగిరి, మద్దూరి కాంతారావు, నిడుమోలు శ్రీనివాసరావు, పాశం పాండు పాల్గొన్నారు. **చల్లపల్లి:** చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఆనందాన్ని, ఉత్సాహన్ని కలిగించాయని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం సాయంత్రం చల్లపల్లి ప్రధాన కూడలిలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలు, తేనె, పుష్పాలతో అభిషేకం చేశారు. వెంకట్రామ్ మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ చొరవతో ఏర్పడిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగుల కళ్ళల్లో సంతోషం నింపారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ రైతులకు కొండంత భారాన్ని తొలగించారన్నారు. పింఛన్ల పెంపు, పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం, యువతకు ఉపాధి కల్పనకు నైపుణ్య గణన నిర్ణయాలతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు సంతోషం కలిగించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, గుత్తికొండ వంశీ, ఎంపిటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, మాజీ డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.





అగమ్యగోచరంగా ఎండియు వాహనదారులు

ప్రజాశక్తి-తాడేపల్లి: గత వైసిపి ప్రభుత్వం ప్రజల ఇంటి వద్దకే రేషన్ ఇవ్వాలనే ఉద్దేశంతో మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ (ఎండియు) వాహనాలను ఏర్పాటు చేసింది. వాహనాలకు నెలనెలా ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.5 వేలు చెల్లిస్తుంది. మరో రూ.3 వేలు మొబైల్ వాహన నిర్వాహకుడు చెల్లించాలి. వాహనం అతని పేరు మీదే రిజిష్టర్ అవుతుంది. కిస్తీలన్నీ తీరిపోయిన తరువాత వాహనం అతని సొంతం అవుతుంది. ఇందుకోసం మొబైల్ వాహనం నడిపే నిర్వహణ బాధ్యతులు చూసే వ్యక్తికి రూ.21 వేలు జీతం ఇస్తున్నారు. ఇందులో రూ.3 వేలు కిస్తీ కింద చెల్లించాల్సి ఉంటుంది. మరో రూ.5 వేలు వాహనంలో సహాయకునిగా ఉండే వ్యక్తికి ఇవ్వాల్సి ఉంటుంది. వాహనం పెట్రోల్ కోసం రూ.3 వేలు నెలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ పోనూ రూ.8 వేలు మాత్రమే మొబైల్ వాహనదారుడికి వస్తుంది. కిస్తీలన్నీ తీరిపోయిన తరువాత వాహనం తమకు దక్కుతుందని ఆశతో ఎండియు వాహనాలకు అనేక మంది దరఖాస్తు చేసుకుని తమ విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం అప్పట్లో సూపర్ క్యారీ అనే పేరుగల ఎండియు వాహనాలను సుజుకి, టాటా కంపెనీలకు కాంట్రాక్టు ఇచ్చింది. ఈ వాహనంలో 40 బస్తాల రేషన్ బియ్యం తీసుకెళ్లి ఇంటి వద్ద రేషన్ పంపిణీ చేస్తున్నారు. తాడేపల్లి పట్టణం, రూరల్‌లో మొత్తం 34 డిపోలు ఉన్నాయి. 17 వాహనాలు ప్రస్తుతం వాహనాలు రేషన్ బియ్యాన్ని ఇంటింటికీ చేరవేస్తున్నాయి. మొన్న జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో వచ్చింది. ఎండియు వాహనాలు అక్కర్లేదనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. గతంలో మాదిరిగానే రేషన్ షాపులకు వచ్చి ప్రజలు రేషన్ తీసుకెళ్తారని ప్రభుత్వం చెబుతుంది. దీంతో ఎండియు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రోడ్డున పడతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు చెల్లించిన కిస్తీల పరిస్థితి ఏంటని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇంకా కట్టాల్సిన కిస్తీలు చెల్లించకపోతే కంపెనీ వాహనాలను తీసుకెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు దార్ల బ్రహ్మానందరావు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటింటికీ రేషన్ అందించే మొబైల్ వాహనాలను కొనసాగించాలని, దాని మీద ఆధారపడిన వారికి న్యాయం చేయాలని కోరారు.



ఇక ఆ దారి అందరిదీ...

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లిలోని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లే రోడ్డు మూడంచెల భద్రతతో కూడుకుని ఉంటుంది. బయట వారు ఎవరూ ఆ మార్గం గుండా వెళ్లలేని పరిస్థితులు. మంత్రులు, ఉన్నత అధికారులు, ఎమ్మెల్యేలు తప్ప ఆ రోడ్డువైపు మరొకరు వెళ్లలేని పరిస్థితి. ఇది నిన్నటిదాకా. నేడు పరిస్థితి మారిపోయింది. ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓడిపోవడంతో జగన్ ఇంటి వద్ద పోలీస్ భద్రతను తగ్గించారు. రోడ్డుపై అందరికీ రాకపోకలకు అవకాశం కల్పించారు. ప్రభుత్వం పోలీసు భద్రత కూడా ఎత్తివేసింది. చెక్‌పోస్టుల వద్ద బారకేడ్‌లను కూడా తొలగించారు. గతంలో అమరారెడ్డికాలనీ పేరుతో బకింగ్ హోమ్ కాలువ పంపింగ్ స్కీమ్ నుంచి అరవింద స్కూల్ వరకు వందలాది మంది పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. సిఎం నివాసం ఇక్కడ ఏర్పాటైన తరువాత అక్కడున్న ఇళ్లను మొత్తం తొలగించారు. దీనికి బదులుగా ఆత్మకూరు వద్ద ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయించారు. గతంలో సీతానగరం నుంచి బకింగ్ హోమ్ కాలువ మీదుగా రేవేంద్రపాడు వరకు వెళ్లే ఈ కట్టను తాడేపల్లి బ్రిడ్జి నుంచి కుంచనపల్లి ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ వరకు డబుల్ లైన్ రోడ్డు చేశారు. పాత కట్ట రోడ్డును అలాగే ఉంచారు. డబుల్ లైన్ రోడ్డు పక్కన భారీ ఎత్తున ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. గ్రీనరీ అభివృద్ధి చేశారు. ఈ దారిపై వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగించడంతో అరవింద హైస్కూల్ తదితర పాఠశాలలకు వెళ్లే బస్సులతో పాటు రేవేంద్రపాడు వరకు వెళ్లే వాహనదారులకు 1.5 కిలోమీటర్ల దూరం కలిసి వస్తుంది. జగన్ నివాసం చూడటంతో పాటు కాలువ కట్ట వెంట వేసిన గ్రీనరీ చూడటానికి స్థానికులు తరలివస్తున్నారు. జగన్ ఇంటి ముందు సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఉదయం పూట నడక కొనసాగించే వారికి కూడా ఈ దారి వినియోగించే వీలుంది. ఈ రోడ్డులో ఉన్న అపార్టుమెంట్ వాసులు కూడా గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని నేడు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





ప్రమీలను పరామర్శిస్తున్న సత్యబాబు, తదితరులు

శానిటేషన్ వర్కర్ ప్రమీలకు పరామర్శ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ శానిటేషన్ వర్కర్ సిహెచ్.ప్రమీల విధి నిర్వహణలో సోమవారం ఉదయం చిట్టినగర్ సెంటర్ వద్ద ఆటో ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిఐటియు పశ్చిమ నగర కార్యదర్శి ఈ.వి.నారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్కిల్ వన్ కార్యదర్శి వి.సాంబులు, కిరణ్, జై కుమార్ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలు అందించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడ : ఆటో ప్రమాదంలో తీవ్రమైన దెబ్బలకు గురైన మునిసిపల్ పారిశుధ్య కార్మికురాలికి మెరుగైన వైద్యసేవలందించడానికి నగరపాలక సంస్థ అధికారులు చొరవ చూపించాలని ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ పేర్కొన్నారు. తరచూ ఇటువంటి రోడ్డు ప్రమాదాలకు గురౌతూ కార్మికులు తీవ్ర గాయాలతోపాటు పలు సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికయినా అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర ఉపాధ్యక్షులు విసాంబులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి.ప్రవీణ్ పాల్గొన్నారు.



మంత్రి గుమ్మడి సంధ్యారాణి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఓ రామారావు

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి సంధ్యారాణి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్దానము, ఇంద్ర కీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి కుటుంబ సభ్యులతో కలసి సోమవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు.

దుర్గమ్మ అలంకరణకు బంగారు నత్తు కనుకగా అందజేత...

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అలంకరణ నిమిత్తం విజయ వాడకు చెందిన పి.రాజ్ కుమార్, కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారికి 27 గ్రాములు బరువు గల బంగారు నత్తును కానుకగా ఆలయ అధికారులను సోమవారం కలిసి దేవస్థానానికి అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.



బంగారు ఆభరణం అందజేస్తున్న దాత కుటుంబం

ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి- నందిగామ : పట్టణంలోని 10వ వార్డులో గల ఎన్టీఆర్ రోడ్డు చివరన సుమారుగా 6 నెలల క్రితం నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా 10వ వార్డ్‌లో విద్యుత్తు లోడ్ హెచ్చుతగ్గులు వల్ల విద్యుత్ సరఫరాలో ఇబ్బందులను నివారించే దానికి ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి 6 నెలలు అయినా కూడా దానికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో విద్యుత్ అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి పునరుద్ధరించాలని విద్యుత్ హెచ్చుతగ్గులను నివారించాలని విద్యుత్ అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



హోంగార్డు చొరవతో విద్యార్థి పరీక్షకు హాజరు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 16వ తేదీ ఆదివారం జరిగిన యుపియస్‌సి ప్రిలిమనరీ పరీక్షలు జరిగాయి. అయితే సంబంధిత పరీక్ష రాయాల్సిన ఆ విద్యార్థి విజయవాడలోని దుర్గామల్లేశ్వర మహిళా కళాశాలకు వెళ్ళాల్సి ఉంద. అయితే ఆ విద్యార్థి మొగల్రాజపురంలోని పి.బి. సిద్దార్థ కాలేజికి వచ్చాడు. అది కూడా ఆలస్యంగా చేరుకున్నాడు. తీరా అక్కడకి వచ్చిన విద్యార్థి పరీక్షా సెంటర్ అది కకపోవటంతో కంగారు పడుతున్నాడు. అంతేగాక పరీక్ష టైము కూడా దగ్గర పడింది. మొగల్రాజపురం పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజి వద్ద విధుల్లో వున్న ఐదో టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హోమ్ గార్డు విధులు నిర్వహించే అంజూరి పుల్లారావు విషయాన్ని గమనించి వెంటనే తన ద్విచక్ర వాహనంపై ఆ విద్యార్థిని పరీక్షా సెంటర్ దుర్గామల్లేశ్వర మహిళా కళాశాలకు చేర్చాడు. దీంతో విద్యార్థి ఊపిరి పీల్చుకున్నాడు. తిరిగి హోమ్ గార్డు అంజూరి పుల్లారావు తన విధులు నిర్వహించే సెంటర్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా హోమ్ గార్డు అంజూరి పుల్లారావును సేవలను పలువురు ప్రశంసించారు.



పరీక్ష విధుల్లో వున్న హోమ్ గార్డు అంజూరి పుల్లారావు



అనాసాగరంలో విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి - నందిగామ : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విజయం సాధించిన సందర్భంగా అనాసాగరం గ్రామంలో విజయోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు చేశారు. నందిగామ మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా : ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ శివారు అనాసాగరం మున్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్ను నందిగామ పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం రాత్రి సమయంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్రమ ఇసుకను తరలిస్తున్న టాక్టర్ను పోలీసులు పట్టుకునేందుకు వెళ్ళగా పోలీసులను చూసిన డ్రైవర్ ట్రాక్టర్‌ను వదిలి పరారీ అయినట్లు సమాచారం. పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నేడు పిఎం కిసాన్ సమాన్ నిధి జమ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు డాక్టర్. కె.ఎల్.రావు కృష్ణ విజ్ఞాన కేంద్రం వారి విన్నపం ఈ నెల 18న సాయంత్రం 4 గంటలకు ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి పథకం 17వ విడత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే 9.3 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.20వేల కోట్లు జమ చేయబడతాయి. ఈ కార్యక్రమాన్ని నేరుగా వీక్షించేందుకు కృషి విజ్ఞాన కేంద్రంలో లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. రైతు సోదరులందరూ విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణంరాజు తెలిపారు.

స్వాధీనంలోకి దేవాలయ భూములు ?

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయానికి చెందిన 1200 ఎకరాలను ప్రొసీజర్ ఫాలో అయి స్వాధీనం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆర్డర్ ఇచ్చినట్లు సమాచారం. నందిగామలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ధూప దీప నైవేద్యాలు నిమిత్తం రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 1,200 ఎకరాలను భూములు దానం చేశారు. భూములు ఆక్రమణకు గురైనప్పుడు ఆ భూములు సుమారుగా 200 ఎకారాలలోపే మిగిలాయని నందిగామ ప్రాంత యాత్రికులు ఎప్పటి నుండో వాపోతున్నారు. ఈ ఆక్రమణకు గురైన భూములపై వంశపారంపర్య ధర్మకర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో పిల్ దాఖలు చేయగా హైకోర్టు ప్రొసీజర్ ఫాలో అయి ఆలయ భూములను స్వాధీనం చేసుకో వాలని చెప్పినట్లు తెలిసింది. ఈ హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఆర్డీవో కోర్టులో సెక్షన్ 77 ప్రకారం దాఖలు చేయాల్సి ఉంది.

నూతన ప్యాక్‌లో విక్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సరికొత్త ప్యాకింగ్‌తో విక్స్ మాత్రను తీసుకువచ్చినట్లు పీ అండ్ జీ ఇండియా కన్స్యూమర్ హెల్త్‌కేర్ కేటగిరీ లీడర్ సాహిల్ సేథీ ఒక ప్రకటనలో తెలిపారు. 'విక్స్ మాత్రతో ఖిచ్ ఖిచ్‌ను దూరం చేసుకోండి' అనే విక్స్ కాఫ్ డ్రాప్స్ ఐకానిక్ బ్రాండ్‌గా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వినియోగ దారులకు ఏమి కావాలో ఎల్లప్పుడూ వారి అభిప్రాయాలను వినడం ద్వారా, సరికొత్తగా ఉత్పత్తులు అందిస్తున్నామని అన్నారు. ప్యాకింగ్ కూడా వినూత్నంగా తీసుకువస్తున్న తెలిపారు. విక్స్ డబుల్ పవర్ కాఫ్ డ్రాప్స్‌ను విడుదల చేస్తున్నందుకు తాము సంతోషిస్తున్నామని పేర్కొన్నారు.

మూడు పువ్వులు... ఆరు కాయలుగా

బొగ్గు అక్రమ రవాణా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో బొగ్గు అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. బొగ్గు వ్యాపారం చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో బొగ్గు రవాణా అక్రమ దందా జరుగుతుంది. అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాకైనా పద్ధతి మార్చుకుంటారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నందిగామ పట్టణానికి కూత వేటు దూరంలో ఈ అక్రమ దందా యధేచ్ఛగా జరుగుతోంది. పర్మిట్లు అవసరం లేదు పర్మిషన్లు అవసరం లేదు. చందర్లపాడు రహదారి పక్కనే ఆనుకొని బొగ్గు డంపింగ్ యార్డులు ఉన్న అధికార యంత్రాంగం, చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవడైతే మాకేంటి మమ్మల్ని ఏంచేస్తారు అన్నట్లుగా యాజమాన్యం వ్యవహార శైలి నెలకొంది. గతంలో మాజీ ప్రభుత్వ సలహాదారు మనిషి అని చెప్పుకొని ఈ అక్రమ బొగ్గు, వ్యాపారం నిర్వహించారు. ఏ అధికారైనా తమకు జీ హుజూర్ అనాల్సిందే అన్నట్లుగా ఉన్నటువంటి యాజమాన్యం తీరు ఉంది. రాత్రి వేళలో పదుల సంఖ్యలో లారీల నుండి దిగుమతి, ఎగుమతి చేస్తున్న వైనం నెలకొంది. నందిగామ నుండి చందర్లపాడు మండలం పలు గ్రామాలకు వెళ్ళేలా ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బొగ్గు కాలుష్యంతో వ్యవసాయ భూములు ధ్వంసమవుతున్నాయి. ప్రజలు ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఈ బొగ్గు లారీల వల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ బొగ్గు గురించి ప్రశ్నించిన కొంతమందిపై దాడి చేయటానికి ప్రయత్నించారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పుడైనా ఈ అక్రమ బొగ్గు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లకు సంప్రదించండి.